ప్రజాశక్తి

గురువారం 30 జనవరి 2025 — 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఎరువుల దరువు

- కాంప్లెక్స్ ఎరువులు 50 కిలోల బస్తాపై రూ.100 పెంపు
- రైతులపై రూ.7.02 కోట్ల భారం
- మరోవైపు డిఎపి కొరత

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో వ్యవసాయం రైతులకు భారంగా మారుతోంది. తాజాగా కాంప్లెక్స్ ఎరువుల ధరలు మార్కెట్‌లో భారీగా పెరిగాయి. మరోపక్క రబీలో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్న రైతులకు అవసరమైన ఎరువులు మార్కెట్‌లో అందక రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి చోటు చేసుకుంది.

రైతులపై రూ.7.02 కోట్ల భారం

50 కిలోల 20-20 బస్తా రూ.1200 నుంచి రూ. 1300, 14 -35 -14 బస్తా రూ.1700 నుంచి రూ.1800కు పెరిగింది. మిగిలిన కాంప్లెక్స్ ఎరువులన్నిటి ధరలు ఇదే విధంగా బస్తాకు రూ. 100 చొప్పన పెరిగాయి. ఖరీఫ్ సీజన్‌లో కృష్ణాజిల్లాలో కాంప్లెక్స్ ఎరువులు 28,500 టన్నులు దీనికి గానూ టన్నుకు రూ.2 వేలు చొప్పున రూ. 5 కోట్ల 70 లక్షలు, రబీలో 6,600 టన్నులకు రూ. 1.32 కోట్ల భారం పడుతోంది. ఖరీఫ్, రబీల్లో రైతులపై రూ.7.02 కోట్ల భారం పడుతోంది.

మార్కెట్‌లో డిఎపి, యూరియా కొరత

కృష్ణాజిల్లాలో రబీ సీజన్‌లో 1.60 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగవుతున్నాయి. అత్యధిక విస్తీర్ణంలో 99,717 హెక్టార్లలో అపరాలు సాగు చేస్తున్నారు. దీనికి కాంప్లెక్స్, సూటి ఎరువులను ఉపయోగించరు. కంకిపాడు, పెనమలూరు తదితర ప్రాంతాల్లో బోర్ల కింద 1970 హెక్టార్లలో వరి, 3,056 హెక్టార్లలో మొక్కజొన్న, మరికొంత విస్తీర్ణంలో ఉద్యాన పంటలు అరటి, పూలు, కూరగాయలు, మామిడి, పామాయిల్ తోటలు సాగవుతున్నాయి. ఈ పంటలకు కాంప్లెక్స్ ఎరువులు ఎక్కువగా వినియోగిస్తారు. వీటి ధరలు పెరగడంతో ప్రత్యామ్నాయంగా డిఎపి, యూరియా వినియోగించడానికి రైతులు మొగ్గు చూపుతున్నారు. సగటున జిల్లాలో 2,600 మెట్రిక్ టన్నుల డిఎపి వినియోగిస్తారు. ఈ సీజన్‌లో వినియోగం పెరిగిపోయింది. దీంతో బహిరంగ మార్కెట్‌లోనూ, రైతు సేవా కేంద్రాలు, సొసైటీల్లో డిఎపి, యూరియా కొరత ఏర్పడింది. కీలక సమయంలో ఎరువులు అందించకుంటే పంట దిగుబడులు తగ్గిపోతాయని ఆందోళన చెందుతున్నారు. చల్లపల్లి, అవనిగడ్డ, మోపిదేవి, శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లోని రైతులు బాపట్ల జిల్లా రేపల్లెలోని డీలర్ల నుంచి అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేసి పంటలకు వినియోగిస్తున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం పంటలకు అవసరమైన ఎరువులను రైతు సేవా కేంద్రాలు, సొసైటీల్లో అందుబాటులోకి తీసుకు వచ్చి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

రైల్వే హబ్‌గా విజయవాడ

- రైల్వే ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల డిపిఆర్‌లను సిద్ధం చేయాలి
- దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలకూ ప్రాధాన్యత
- సమన్వయ సమావేశంలో ఎంపి కేశినేని శివనాథ్

సమావేశంలో మాట్లాడుతున్న విజయవాడ ఎంపి శివనాథ్

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరాన్ని రైల్వే హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, ప్రజల విస్తృత ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రైల్వేతో ముడిపడిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను సమిష్టి భాగస్వామ్యంతో సత్వరం పూర్తిచేసేందుకు అవసరమైన డిపిఆర్‌లను సిద్ధం చేయాలని, ఇప్పటికే చేపట్టిన పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. రైల్వేతో ముడిపడిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎంపి కేశినేని శివనాథ్ అధ్యక్షతన డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) నరేంద్ర ఎ.పాటిల్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రెవెన్యూ, మునిసిపల్, ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్టులు, శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థ, బుల్లెట్ ట్రైన్, మెట్రో లైన్ నిర్మాణం వంటి వాటిని కేంద్రం దృష్టికి తీసుకొచ్చి (మిగతా 2లో)

ఎసిబి వలలో తహశీల్దార్

పట్టాదారు పాసుపుస్తకం మంజూరుకు రూ.30 వేలు డిమాండ్

పట్టుబడిన తహశీల్దార్, విఆర్ఒ

ప్రజాశక్తి-కంచికచర్ల

ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల తహశీల్దార్ ఎసిబి వలకు చిక్కారు. బుధవారం రూ.30 వేలు లంచం తీసుకుంటూ తహశీల్దార్ పి.జాహ్నవి ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. విజయవాడ రేంజ్ ఎసిబి ఇన్చార్జి డిఎస్‌పి ఎం.కిషోర్‌కుమార్, ఇద్దరు సిఐలు ఈ దాడుల్లో పాల్గొన్నారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామానికి చెందిన కౌలు రైతు మాగంటి కోటేశ్వరరావు తన భూమి యజమానికి సంబంధించిన పొలంకు 1బి అడంగల్‌లో పేరు నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేశాడు. పాసు పుస్తకం మంజూరుకు తహశీల్దార్ జాహ్నవి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేనని చెప్పడంతో చివరకు రూ.30 వేలు ఇవ్వాల్సిందేనని చెప్పారు. దీంతో కౌలు రైతు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. కోటేశ్వరరావు తహశీల్దార్‌కు (మిగతా 2లో)

బిఎస్ఎన్ఎల్‌కు పూర్వ వైభవం తీసుకొస్తాం

... వార్త 2లో

ప్రజా సమస్యల పరిష్కారానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కృషి

... వార్త 4లో

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ: సూపర్ సిక్స్ అమలు సాధ్యం కాదని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేమని చేతులెత్తేయడం ప్రజలను మోసం చేయడం కాదా..? అని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ప్రశ్నించారు. హామీల అమలు సాధ్యం కాదన్న చంద్రబాబు వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. బాబు ప్రకటనలో మోసం, దగా, వంచన స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. 2019లో ఇలాగే రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి అన్నదాతలను మోసగించారని గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లోనూ ఏపీ శ్రీలంక అయిపోయిందని ఓ వైపు గోబెల్స్ ప్రచారం చేస్తూనే.. మరోవైపు సూపర్ సిక్స్ ఇస్తామని గొంతు చించుకున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ పథకాలిస్తామని నమ్మబలికి.. ఈ 8 నెలల కాలంలో ప్రజల జీవన స్థితిగతులను కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. గద్దెనెక్కిన దగ్గర నుంచి వైఎస్ జగన్ పై బురద జల్లడమే బాబు పనిగా పెట్టుకున్నారని.. జీడీపీ 15 శాతం కంటే ఎక్కువ ఉంటేనే సంక్షేమం ఇస్తామని చెప్పడం కాడి కిందకు దించేయటం కాదా..? సమాధానం చెప్పాలన్నారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుకు ఏపీ ఆర్థిక పరిస్థితి ఎన్నికల ముందు తెలియదా..? అని సూటిగా ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పడం చంద్రబాబు నైజమని మల్లాది విష్ణు అన్నారు. బాబు షుర్యిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంటూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమయ్యాడని విమర్శించారు. తల్లికి వందనం 15 వేలు ఇవ్వకుండా నిలువునా మోసగించారని ఆరోపించారు. అన్నదాత సుఖీభవ ఇస్తామని 54 లక్షల మంది రైతులను., ఆడబిడ్డ నిధి పథకం పేరుతో కోటి 80 లక్షల మంది మహిళలను., నిరుద్యోగ భతి పేరుతో కోటి మంది యువతను బాబు వంచించారన్నారు. ఇవన్నీ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు కాదా..? అని ప్రశ్నించారు. పైగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్రం అప్పుల పాలైందని చెప్పుకోవడం దివాళకోరుతనమన్నారు. ఈ 8 నెలల కాలంలో తెచ్చిన లక్ష కోట్లకు పైగా అప్పు సొమ్మును ఏం చేశారని.. నీతి ఆయోగ్ గణాంకాలకు ఏం సమాధానం చెబుతారని సూటిగా ప్రశ్నించారు. మోసం, అవినీతి, వంచన, దోపిడీ, దౌర్జన్యాలతో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడే రోజులు త్వరలోనే రాబోతున్నాయని స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

రైల్వే హబ్‌గా విజయవాడ

అనుమతులు, నిధులు మంజూరుకు తనవంతు కృషి చేస్తానన్నారు. గుణదల వద్ద రోజుకు 180 సార్లు గేటు పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన వంతెన పనుల పూర్తికి కృషి చేయాల్సిన అవసరముందన్నారు. గుణదల రైల్వే వంతెనకు సంబంధించిన డీపీఆర్‌ను రైల్వే బోర్డుకు సమర్పించడం జరిగిందని, వీలైనంత త్వరలో అనుమతుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. బుడమేరు ఆధునికీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న తరుణంలో వాటికి అనుగుణంగా రైల్వేకు సంబంధించిన అండర్ పాస్‌లు, ఓవర్ బ్రిడ్జ్‌లు, డ్రెయిన్లను అభివృద్ధి చేసేందుకు రైల్వే అధికారులు ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకోవాలన్నారు. వాంబే కాలనీ ఆర్‌వోబీ నిర్మాణంతో పాటు సింగ్ నగర్-రామకష్ణాపురం అదనపు వెంట్ ఏర్పాటుపైనా దృష్టి పెట్టాలన్నారు. పశ్చిమలో వన్‌టౌన్ ట్రాఫిక్ కష్టాలను తొలగించడంతో పాటు సితార, చర్చి, శివాలయం వద్ద సర్కిళ్ల అభివద్ధికీ చొరవ చూపాల్సిన అవసరముందని తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అధికార యంత్రాంగం, రైల్వే అధికారుల సమన్వయంతో ప్రజావసరాలను తీర్చే ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. డిఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ మాట్లాడుతూ వచ్చే రెండేళ్ల సమయం చాలా కీలకమైందని, సమిష్టి కృషితో పనుల సత్వర పూర్తితో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (సమన్వయం) ఎస్.వరుణ్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎసిబి వలలో తహశీల్దార్

డబ్బులు ఇస్తుండగా ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. నగదును స్వాధీనం చేసుకుని తహశీల్దార్ జాహ్నవిని, కంచికచర్ల విఆర్ఒ రామారావులను అదుపులో తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎసిబి సిఐ జివివి సత్యనారాయణ, సిఐ సురేష్‌బాబు పాల్గొన్నారు.

నేటితో ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు గడువు పూర్తి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ జారీ చేసిన పట్టాలను గజం కేవలం వంద రూపాయలకే రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు జనవరి 30 ఆఖరి తేదీ అని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాయకాపురం, కొత్త రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో విజయవాడ నగరపాలక సంస్థ కేటాయించిన పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రధాన కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్లో జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొండ ప్రాంతాల్లో భద్రతా చర్యలు

కొంత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల క్షేమం ఎంతో ముఖ్యమని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం మొగల్రాజపురం, క్రీస్తు రాజపురం, చిట్టినగర్, ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. నగర పరిధిలో ఉన్న కొండ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు

కొండ ప్రాంతాలను పరిశీలిస్తున్న కమిషనర్

చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు నివసిస్తున్న కొండ ప్రాంతాల్లో గల కొండలను జియాలజిస్టులతో ప్రత్యేకమైన పరీక్షలు చేయించి వాటి నివేదికలను తీసుకోవాలని అన్నారు. అనంతరం చిట్టినగర్‌లోని సొరంగంను పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్‌రెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, సూపరింటెండెంట్ ఇంజనీర్ (వర్క్స్) పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల పరిశీలన

విజయవాడ నగర పరిధిలోని అన్న క్యాంటీన్లో ఆహార నాణ్యతను నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు క్రమ తప్పకుండా పరిశీలించాలని కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. ఆర్టీసీవర్క్ షాప్ రోడ్, హెచ్ బి కాలనీలోని అన్న క్యాంటీన్లను ఆయన పరిశీలించారు. ఆహార నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, అన్న క్యాంటీన్లో అవసరమైన సదుపాయాల్లో ఎటువంటి మరమ్మతులు ఉన్నా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్‌కు పూర్వ వైభవం తీసుకొస్తాం

ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: బిఎస్ఎన్ఎల్ ద్వారా ప్రజలకు మెరుగైన టెలికాం సేవలను అందించేందుకు, పూర్వ వైభవం తీసుకురావటానికి సమిష్టిగా కలిసి కృషి చేద్దామని ఎన్టీఆర్ జిల్లా టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్, ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. చుట్టుగుంటలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం ఎన్టీఆర్ జిల్లా టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ 2024-26 సెషన్ మొదటి సమావేశం జరిగింది. టిఎసి చైర్మన్‌గా తొలిసారి బిఎస్ఎన్ఎల్ కార్యాలయానికి వచ్చిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు బిఎస్ఎన్ఎల్ విజయవాడ బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ కె.మురళీకృష్ణ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎపి సిజిఎం ఎం.శేషాచలంను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎంపి మాట్లాడుతూ త్వరలో బిఎస్ఎన్ఎల్ 5జి సేవలను విస్తరించాలన్నారు. బిఎస్ఎన్ఎల్ అభివృద్ధిలో భాగంగా తన వంతు సహాయ సహకారాలు అందజేయటానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని తెలిపారు.

జంతు సంక్షేమం అందరి బాధ్యత : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: జంతు సంక్షేమం అనేది మనందరి బాధ్యత అని, జిల్లాలో జంతు సంరక్షణలో స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.జంతు సంక్షేమ పక్షోత్సవాలు (జనవరి 14-30) సందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు గ్రామ, మండల స్థాయిలో క్విజ్, వక్తృత్వ, వ్యాస రచన అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బుధవారం జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించగా, విజేతలకు కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లో సర్టిఫికేట్లు, బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జంతు హింస నివారణ చట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, జంతు సంరక్షణ ప్రాధాన్యతను గుర్తెరిగి మసలుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డిప్యూటీ డైరెక్టర్ డా. మోసెస్ వెస్లీ, ఏడీ డా. వి.కృష్ణమూర్తి, సమగ్రశిక్ష ఏఎంవో ఎస్.అశోక్ బాబు, సెంట్రల్ ఎంఈవో విజయరామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసి ఐదు రోజుల ప్రాథమిక శిక్షణ పొందిన చేతి వృత్తి కళాకారులకు కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ హాల్లో బుధవారం అవగాహన, రుణ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ విశ్వకర్మ పథకం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ బ్యాంకు రుణం అందుతుందన్నారు. యూబీఐ బ్యాంకు మేనేజర్ మూర్తి మాట్లాడుతూ అర్హత గల ప్రతి అభ్యర్థికి రుణం మంజూరు చేస్తామన్నారు. ఎస్ఎల్బీసీ కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రుణాల మంజూరుకు జిల్లాలోని అన్ని బ్యాంకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎస్ఎంఇ డిసి చంద్రమౌళి మాట్లాడుతూ ట్రైనింగ్ సంబంధించిన పేమెంట్లు అలాగే సర్టిఫికెట్లు, టూల్ కిట్స్ త్వరలోనే అభ్యర్థులకు ఇస్తామని చెప్పారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సాంబయ్య మాట్లాడుతూ విశ్వకర్మ కింద అర్హత గల ప్రతి అభ్యర్థి శిక్షణ పొంది బ్యాంకు నుంచి ఆర్థిక సాయం పొందాలన్నారు.

CHANGE OF NAME

I, BANDE SOWJANYA(Old Name), D/o RATTAIAH BANDE, R/o H NO-2-144-1, K.Kothapalem, Mopidevi Mandalam, Krishna District, Andhra Pradesh , Pin: 521125. Hence I have Changed my surname to **SOWJANYA MATHI, W/o VARASRI SANKARA RAO MATHI** here after My Name is Known As **SOWJANYA MATHI** (New Name)

2న బిఎన్ఐ నెట్వర్కింగ్ కాన్‌క్లేవ్

- సదస్సులో పాల్గోనున్న 1500 మందికి పైగా వ్యాపారవేత్తలు
- వ్యాపార సంస్థల అధినేతల రౌండ్‌టేబుల్ సమావేశాలు
- బిఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వ్యాపారులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి, పరస్పర వాణిజ్య ప్రయోజనాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా బిఎన్ఐ నెట్వర్కింగ్ కాన్‌క్లేవ్ 3.0 నిర్వహిస్తున్నట్లు బిఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ తెలిపారు. నగరంలో ఓ హోటల్లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ లబ్బీపేట జీఆర్టీ గ్రాండ్ హొటల్లో ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం కాన్‌క్లేవ్ జరుగుతుందని వెల్లడించారు. వ్యాపార విస్తరణతో పాటు, నూతన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ సదస్సు అద్భుత అవకాశమని పేర్కొన్నారు. లెజెండరీ క్రికెటర్ జాంటీ రోడ్స్ కీనోట్ స్పీచ్ ఈ సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. గ్లోబల్ స్థాయిలో అవకాశాలను సష్టించుకునేలా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తినింపేలా జాంటీ రోడ్స్ ప్రసంగం ఉంటుందని, అద్వితీయమైన ఫీల్డింగ్ నైపుణ్యంతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించుకున్న జాంటీ రోడ్స్ బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0లో పాల్గొననుండటం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సదస్సులో 1500 మందికి పైగా ప్రముఖ వ్యాపారవేత్తలు హాజరవుతారని ప్రకటించారు. సదస్సులో భాగంగా వాణిజ్య సంస్థల అధినేతలతో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని, ఎనిమిది గంటల పాటు జరిగే నెట్వర్కింగ్ కాన్క్లేవ్ నూతన వాణిజ్య అవకాశాల సష్టికి, వ్యాపార వద్ధికి అద్భుత వేదికగా నిలుస్తుందని చెప్పారు. సదస్సు అనంతరం కూడా, వ్యాపారవేత్తల మధ్య సంబంధాలు కొనసాగేలా అత్యాధునిక సాంకేతిక వ్యవస్థతో అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. పరస్పర వాణిజ్య అవకాశాల అభివద్ధికి బీఎన్ఐ వారధిగా కషి చేస్తుందని జై దేశాయ్, విశాల్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని వ్యాపారవేత్తలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. బిఎన్ఐ నెట్వర్కింగ్ కాన్‌క్లేవ్ 3.0 బ్రోచర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బిఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0 చైర్మన్ మేఘన ఆచంట, మెంటార్ నందూరి త్రినాథ్, కన్వీనర్ పి.యువకిషోర్, ట్రెజరర్ మద్దినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
గురువారం 30 జనవరి 2025

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని జిల్లా రవాణా శాఖ అధికారి బిఎస్ఎస్ నాయక్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధరరావు ఆదేశాలతో గురువారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేయడంపై మహిళా పోలీసులతో ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్రాన్స్పోర్ట్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎ.వి. శివకుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మచిలీపట్నం టౌన్ సర్కిల్ మహిళా పోలీసులు, శక్తి టీమ్స్, స్పెషల్ పార్టీ మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. బైక్ ర్యాలీ బందర్ కోనేరు సెంటర్ నుండి ప్రారంభమై, లక్ష్మీ టాకీస్ సెంటర్, పరాసుపేట, కోటవారి తుళ్ల సెంటర్ మీదుగా తిరిగి కోనేరు సెంటర్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా మహిళా పోలీసులు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం ఎంత అవసరమో ప్రజలకు స్పష్టంగా వివరించారు. టౌన్ ట్రాఫిక్ ఎస్ఐలు ఇంచార్జ్ డిటిఓ శ్రీనివాస్ నాయక్ , ఎంవిఐ సిద్దిక్ , ఏఎంవీఐ సోనీ ప్రియా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ప్రతి ఒక్కరు వేగం కంటే ప్రాణం మిన్న అనే సూక్తిని గుర్తు పెట్టుకోవాలని, ద్విచక్రవాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకోవాలనిగుడివాడ డిఎస్పి వై.ధీరజ్, రవాణా శాఖ అధికారి ఎన్.శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక బొమ్ములూరు సమీపంలోని లారీ ట్రాన్స్పోర్టు వేల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో 36వ జాతీయ రహదారి మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆర్‌టిఓ ఎన్ శ్రీనివాస్, సిఐలు ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు, కె.శ్రీనివాస్, సిహెచ్ నాగప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ ప్రసాద్, వెహిల్ ఇన్‌స్పెక్టర్ సంగీతరావులతో కలసి డిఎస్పి ధీరజ్ పాల్గొని ఆటోనగర్ నుండి భద్రత మాసోత్సవాల ర్యాలీని లారీ స్టాండ్ వరకు నిర్వహించి, ఉయ్యూరు రోటరీక్లబ్‌చే కంటి పరీక్షలు నిర్వహించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్ వివి.సత్య నారాయణ ప్రత్యేక బైక్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ ర్యాలీ గుడ్లవల్లేరు సెంటర్ నుండి ఇంజనీరింగ్ కాలేజీ రోడ్డువరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పోలీస్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** జాతీయ రోడ్డు భద్రత మహొూత్సవాల సందర్భంగా బుధవారం బైక్ ర్యాలీ ద్వారా హెల్మెట్ వినియోగంపై గన్నవరం ట్రాఫిక్ సీఐ వి. పెద్దిరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీ గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి వేంకటేశ్వర సెంటర్ వరకు కొనసాగింది. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్. మురళీ కష్ణ, కంకిపాడు ఎస్ఐ సందీప్, అడిషనల్ ఎస్ఐ తాతాచార్యులు, ఉయ్యూరు రూరల్ ఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో కంకిపాడులో ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. పోలీసులు ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. కంకిపాడు పోలీస్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

కవుతరంలో 'పొలంబడి'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మినుము పంటను ఆశిస్తున్న పొగాకు లద్దె పురుగు నివారణకు రైతాంగం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో లోయ సునీల్ తెలిపారు. మండలంలోని కవుతరం గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పంటలో ప్రస్తుతం పొగాకు లద్దె పురుగు ఉధతి అధికంగా ఏర్పడిదని, లద్దె పురుగు ఆకులోని పత్ర హరితాన్ని గోకి తింటుందని, ఉధతి అధికంగా ఉన్నప్పుడు దీని నివారణకు వేప సంబంధిత మందులను (1500 పి పిఎం) ఎకరానికి ఒక లీటరు చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. తద్వారా తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా, పెట్టిన గుడ్లు పొదగకుండా పిల్ల పురుగుల ఉధత్తి కొంతవరకు తగ్గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే.యశ్వంత్ రాజా, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎంసౌజన్య, వనిత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రైసైకిల్ అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజీ అండ్ ఎస్ జి ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కొబ్బరితోటకు చెందిన వికలాంగురాలికి ట్రైసైకిల్ బుధవారం అందచేశారు. చోడవరపు వరాహ లక్ష్మీ నరసింహారావు, విశాలాక్ష్మి దంపతుల జ్ఞాపకార్ధం అసోసియేషన్ సభ్యుడు చోడవరపు బాపిరాజు, చంద్ర భాను మత్యుంజయమూర్తి ట్రైసైకిల్ వితరణగా అందచేశారు. అసోసియేషన్ కార్యదర్శి పూర్ణచంద్రరావు, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, వెంకటేశ్వ రరావు, బ్రహ్మేశ్వరరావు, బి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు-ముదినేపల్లి రోడ్డు గోతులమయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు నుండి ముదినేపల్లి వెళ్లే రహదారి ధ్వంసం కావడంతో వాహనదారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని సుమారు 10 గ్రామాల ప్రజలు నిత్యం ఈ రహదారి నుండి మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రయాణిస్తున్నారు. గుడ్లవల్లేరు నుండి విన్నకోట వరకు పెద్ద పెద్ద గుంతలతో రోడ్డు ధ్వంసం అయింది. ఈ రోడ్డుపై ప్రయాణించి కొంతమందికి ప్రమాదాలు కూడా జరిగినట్లు ప్రజలు చెప్తున్నారు. నిత్యం స్కూలు, కాలేజీ, ఉద్యోగాలకు సైకిళ్లపై, టు వీలర్స్, ఆటోల ద్వారా ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కేలండరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : వాసవి మాత ఆత్మతర్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నదని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. బుధవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం వారి నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి మాత త్యాగనిరతి స్ఫూర్తిదాయకం అన్నారు. ఎవరికీ తలవంచని తత్వంతో వాసవి మాత ఆర్యవైశ్యులకు ఆరాధ్య దేవత అయిందన్నారు. ఈ సందర్భంగా ఈనెల 31న చల్లపల్లి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహించే అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవానికి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం అధ్యక్షులు కొల్లిపర రాధాకష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు విశ్వంశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి కోడూరు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న బండారి పాములు, రామిశెట్టి శ్రీనివాసరావులు ఇటీవల మరణించగా వారి కుటుంబాలకు అవనిగడ్డ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇరువురి కుటుంబాలకు రూ 16 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం ఆ కుటుంబాల వద్దకు వెళ్లి ఆ కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు యాసం శ్రీనివాసరావు, మాదాస్ కుమార్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు ఆహ్వానం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో బీసీ, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కార్పొరేషన్లకు సంబంధించిన లబ్ధిదారులు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ మంజూరు చేసేందుకు దరఖాస్తుదారులు ఏపీ ఓబి ఎంఎంఎస్ ద్వారా ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. 21 నుండి 60 సం. ల మధ్య వయసు గలవారు అర్హులని,తెల్ల రేషన్ కార్డు, కుల ధవీకరణ పత్రం, ఆదార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఒక కుటుంబం తెల్ల రేషన్ కార్డులో ఒక్కరు మాత్రమే లబ్ధి పొందుటకు అర్హులని, వ్యవసాయ సంబంధ కార్యక్రమాలు, పరిశ్రమలు, చిన్న తరహా వ్యాపారము, సేవలు, రవాణా విభాగం వంటి సెక్టార్లకు సంబంధించిన యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేస్తామన్నారు. పైన తెల్పిన అర్హతలున్న వారు https://apobmms.apcfss.in వెబ్ సైట్ (ఆన్ లైన్)లో ఫిబ్రవరి 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మంచినీటి చెరువు పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని శేరిదగ్గుమిల్లి గ్రామపంచాయతీ శివారు తాడిచర్ల గ్రామంలోని మంచినీటి చెరువును ఎంపీడీవో టి విజయసారథి బుధవారం పరిశీలించారు. మంచినీటి చెరువులో పేరుకు పోయిన నాచు,తూడు తొలగించాలని గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు ఎంపీడీవో, ఆర్.డబ్ల్యూ.యస్. ఏఈ రూపేష్ కలిసి చెరువు పరిశీలించారు. చెరువును శుభ్రపరుచు నిమిత్తం ఇంజినీరింగ్ అసిస్టెంట్ తో అంచనాలు రూపొందించి గురువారం ఉదయం నుండి చెరువును శుభ్రపరచవలసినదిగా పంచాయతీ కార్యదర్శి కరీం కు ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు.

ఇసుక క్వారీ తనిఖీ

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : యంత్రాలతో ఇసుక తరలింపు, రొయ్యూరులో గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు తూట్లు అనే శీర్షికన మంగళవారం ప్రజాశక్తిలో వెలువడింది. ఈ శీర్షికకు స్పందించిన అధికారులు ఆర్‌డివో హేలా షారోన్, డిఎస్‌పి దీరజ్ వినీల్‌లు బుధవారం రాత్రి ఇసుక క్వారీలను పరిశీలించారు. అధికారులు వచ్చేలోపే నిర్వాహకులు యంత్రాలను బయటకు తరలించారు. రాత్రిసమయంలో చీకటి కావడంతో కారు లైట్ల వెళుతురులో తవ్వకాలు పరిశీలించారు. అధికారులు పరిశీలించే ప్రదేశంలో మిషన్లతో ఇసుకను తోడేయడం వలన ఏర్పడిన చెరువులను తలపించే నీటి ఊటలు స్పష్టంగా కనిపించాయి.

హుండీ దొంగలు అరెస్టు

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల గుడివాడ రూరల్ మండలం బిళ్ళపాడులోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో హుండీలోని డబ్బులను దొంగిలించిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తాలూకా పోలీసుస్టేషన్ ఎస్ఐ చంటిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిళ్ళపాడు గ్రామంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడిలో జరిగిన హుండీ దొంగతనం ముద్దాయిలను బుధవారం అదుపులోకి తీసుకున్నామన్నారు. గంగాధరపురం గ్రామంలో బొడ్డు వెంకట్రావ్, కత్తుల కోటేశ్వరరావుల వద్ద నుండి హుండీ దొంగతనం కేసులో రూ.5200, ఒక స్ప్రేయర్ను స్వాధీనచేసుకుని గుడివాడ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా ఇద్దరు ముద్దాయిలకి 14 రోజుల రిమాండ్ విధించిందినట్లు ఎస్ఐ చంటిబాబు తెలిపారు.

దొంగ అరెస్టు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడులోని విజయలక్ష్మి సినిమా హాల్ వెనుక రామాలయం రోడ్డులో బుధవారం తెల్లవారు జామున 3:30 నిముషాలకు ఓ దొంగ బీభత్సం సృష్టించాడు. గేట్లు బద్దలు కొడుతూ గేటు తీయండి లేకపోతే చంపేస్తా అని భయభ్రాంతులకు గురి చేయడంతో ఆదొంగను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అర్ధరాత్రి దొంగ చేసిన ఆ చర్యకు ఆకుటుంబంతోపాటు చుట్టుప్రక్కల నివాస కుటుంబాలు కూడా భయంతో వణికిపోయారు. ఈ ఘటనపై ఒక్కసారిగా భయాందోళనలు వ్యక్తం చేసిన ప్రజలు రాత్రి పూట పోలీస్ గస్తీ పెంచాలని కోరారు.

ఎరువుల షాపులో తనిఖీ

ప్రజాశక్తి-కంకిపాడు : ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి నూతలపాటి పద్మావతి సూచించారు. స్థానిక శ్రీనివాస పెర్టిలైజర్ షాపులో రికార్డులను పద్మావతి పరిశీలించి, నిల్వచేసిన ఎరువులను తనిఖీ చేశారు. మార్క్‌ఫెడ్‌తో పాటు 35 టన్నుల యూరియా,5 టన్నుల డిఏపీ ను .గొడవర్రు సొసైటీలో సిద్ధం చేశామన్నారు. అలాగే 10.26.26 కూడా 2 రోజుల్లో ప్రొద్దుటూరు సొసైటీకి పంపేలా చర్యలు తీసుకున్నట్లు పద్మావతికి అధికారులు తెలిపారు.

రామకృష్ణపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మహిళల పట్ల కనీస గౌరవ మర్యాద లేకుండా కించపరిచే విధంగా మాట్లాడిన సస్పెండ్ మాజీ జడ్జి రామకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గరికపర్రు ఎమ్మార్పీఎస్ నాయకులు తోట్ల వల్లూరు ఎస్సై అవినాష్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. మాజీ శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్సీ (మాదిగ) కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన సస్పెండ్ జడ్జ్ రామకృష్ణ మాట్లాడిన తీరు సభ్య సమాజం తలదించుకునేవిధంగా ఉందని, ఉన్నత స్థానాల్లో వుండి కూడా యువతకు ఏమి నేర్పుతున్నారో తెలియని రామకృష్ణ లాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు. మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు ఇంటూరు భాను, గ్రామ టీడీపీ కార్యదర్శి ఇంటూరి రాము, సీనియర్ నాయకులు శీలం గణేష్, ఇంటూరి శ్రీనివాస రావు,శీలం నాగరాజు, ఇంటూరి పవన్, విక్రమ్ సింహ్ పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో ఇటీవల మతి చెందిన ఈడే కృష్ణకుమారి విజయ డైరీకి పాలు పోస్తుండడంతో పాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండడంతో నామిని అయిన ఆమె భర్త ఈడే సాంబయ్యకు ఇన్సూరెన్స్ యాభై వేల రూపాయల చెక్కును జిల్లా మిల్క్ డైరెక్టర్ అర్జ నగేష్, గూడూరు డి సి చైర్మన్ పోతన స్వామి బుదవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులందరూ విజయ డైరీలో పాలు పోసి డైరీ వారు అందించే సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపి నాగబాబు, బత్తిన వీరబాబు, కూనప రెడ్డి పాండురంగారావు , బొర్రా శ్రీను,పూల నాగరాజు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పిడిఎఫ్ ఎంఎల్‌సిలు కృషి

కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - తిరువూరు : ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) ఎమ్మెల్సీలు గత 18 ఏళ్ల నుండి నీతీ నిజాయితీగా ఉం టూ ప్రజా సమస్యలపై చట్ట సభల్లో చర్చకు తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేశామని కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. ఫిబ్రవరి 27న జరగనున్న కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరిగి పోటీ చేస్తున్న లక్ష్మణరావును బలపరుస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, పెన్షనర్స్, కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి తిరువూరు సత్య బి.ఈడి కళాశాలలో ఆత్మీయ సమావేశం యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మచ్చా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, నిరుద్యోగ, కార్మిక ప్రజా సంఘాల నాయకులతో కలిసి అభివాదం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు రాజకీయ, ధనబలానికి, నిజాయితీగా ఉంటూ ప్రజా సమస్యలపై పనిచేసే పిడిఎఫ్ అభ్యర్థికి ఉన్న బలానికి మధ్య జరుగుతున్నాయని చెప్పారు. పుచ్చలపల్లి సుందరయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య వంటి నేతలు ఎన్నికల్లో రూపాయి ఖర్చు పెట్టకుండా నిజాయితీగా గెలిచి ప్రజా సమస్యలపై చట్ట సభల్లో గళమెత్తి ప్రభుత్వం మెడలు వంచారని ఆయన అన్నారు. కానీ నేడు ఎన్నికల్లో పోటీ చేసే వారు కోట్ల రూపాయలు దార పోసి గెలిచిన తరువాత ప్రజా సమస్యలు గురించి పట్టించుకోకుండా తరతరాలకు సరిపడ సంపాదిస్తున్నారని లక్ష్మణరావు తెలిపారు. గంపలగూడెం మండలంలో వినగడప కట్టలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని శాసన మండలిలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లటమే కాకుండా ప్రత్యేకంగా ముఖ్యమంత్రిని కలిసి వివరించామని చెప్పారు. ఎ.కొండూరు మండలంలోని కిడ్నీ బాధితులను ఆదుకోవా లని, డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటుకు కషి చేశామని, నకిలీ విత్తనాలకు నష్టపోయిన రైతు లకు పరిహారం ఇప్పించటం వంటి పోరాటాలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు లక్ష్మణరావుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, అలవాల సుందరయ్య, జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి ఎల్. గంగాధర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గువ్వల సీతారామరెడ్డి, యూటీఎఫ్ నేతలు డి.అపర్ణ, ఎన్.ముత్తయ్య, ఇస్సాక్, కోటేశ్వరరావు, కాంట్రాక్ట్ అధ్యాపకుల యూనియన్ నాయకులు కామాల శేషగిరి, లాయర్సు అసోసియేషన్ (ఐలు) జిల్లా నాయకులు మేకల నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న లక్ష్మణరావు, తదితరులు

సిపిఎం రాష్ట్ర మహాసభల గోడపత్రిక విడుదల

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆపా ర్టీ సీనియర్ కార్యకర్త మాచిబోయిన లక్ష్మీనారాయణ నాయకులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సిపిఎం 27 మహాసభలు ఫిబ్రవరి 1,2,3, తేదీల్లో నెల్లూరు పట్టణంలో జరుగుతున్నాయని చెప్పారు. మహాసభల సందర్భంగా మూడో తేదీన నెల్లూరు పట్టణంలోని విఆర్ కళాశాల గ్రౌండ్‌లో జరగబోయే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు నూకల సత్యనారాయణ, ఎస్వీ భద్రం, నాయకులు బి.వెంకటేశ్వరావు, ఎ.రవి, షేక్ నాగుల్ మీర, మోటూరి చింతయ్య, చప్పిడి సురేష్, మరకాల ప్రకాశరావు, మరకాల ఇశ్రాయేలు పాల్గొన్నారు.

భారతీయ పత్రికా దినోత్సవం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సమాజంలో అవినీతి, అక్రమాలపై నిత్యపోరాట యోధులు జర్నలిస్టులని, ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్స్న అన్నారు. భారతీయ వార్తా పత్రికా దినోత్సవం పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టులకు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ జర్నలిస్టులను గౌరవించుకోవడం ప్రజా ప్రతినిధులుగా తమ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అక్షర యోధుడు ఈనాడు సంస్థల అధినేత స్వర్గీయ చెరుకూరి రామోజీరావు చిత్ర పటానికి ఘన నివాళులర్పించి కార్యక్రమం ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్లు మన్నే నాగేశ్వరరావు (ఉదయ తార), గిరి కుమార్ (ఈనాడు), రామారావు (ఆంధ్రజ్యోతి), డేవిడ్ (ఆంధ్ర ప్రభ) రిపోర్టర్ లను ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సునీత శర్మ మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలో అక్షరాలు ఆయుధాలుగా మలిచి ఉద్యమ కారుల గొంతుకలను సమాజానికి చేరవేసిన వార్తా పత్రికలు స్వాతంత్ర సమరంలో కీలకంగా పని చేసినట్లు గుర్తు చేశారు. భారతీయ వార్తాపత్రిక దినోత్సవం అనేది భారతదేశంలోని ప్రింట్ మీడియా గొప్పతనం ప్రాముఖ్యతకు నిదర్శనమన్నారు. ఈ సభలో కేతనకొండ గ్రామ సర్పంచ్ నళిని ఆశాలత, జూపూడి గ్రామ సర్పంచ్ కాకి దేవ మాత, చిలుకూరు గ్రామ సర్పంచ్, ఎంపిటిసి లు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను కలిసిన ఎస్ఇ, ఇఇ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని స్థానిక ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను వారి నివాసంలో బుధవారం పులిచింతల ప్రాజెక్టు సర్కిల్, విస్సన్నపేట ఎస్ఇ మొహిద్దీన్, పులిచింతల ఇఇ గుణాకరరావు, ఎన్ఎస్ఇఇఆర్ సంతోష్, డిఇఇలు కిషోర్, అరుణకుమారి, రాంబాబు, లలిత, ఎఇలు విక్రమ్, ప్రసాద్, ఆసియా, రాజు, శంకర్ నాయక్, గోపాలరావు నాయక్, శోభ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అందరూ కలిసి శాఖా పరమైన పనులపై సమీక్షించారు. సమీక్షలో కాలువల చిన్నచిన్న మరమ్మతులు, పూడికలు తీసి దానికి జంగిల్ క్లియరెన్స్‌కు జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, తిరువూరు నూజివీడు పరిధిలోగల పనులపై మెయింటెనెన్స్, ఆపరేషన్ క్రింద 3 కోట్ల 60 లక్షల ఎస్టిమేట్ల ప్రతిపాదనలతో ప్రభుత్వానికి పంపించామని ఈఈ సంతోష్, ఎస్.ఈ మొహిద్దిన్ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకి వివరించారు. డివిఆర్ బ్రాంచ్ కెనాల్ పరిధిలో లైనింగ్ ఇంకా చేపట్టవలసి ఉందని అలాగే చెరువు మాధవరం ట్యాంక్ నుండి వల్లభి వరకు గల కాలువ లైనింగ్ చేసినట్లయితే వాటర్ లాస్ లేకుండా మన ప్రాంతానికి సకాలంలో వదిలిన వెంటనే వస్తుందని తెలిపారు. డ్యామ్‌లోని వాటర్‌ని జాగ్రత్తగా సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసి- 1 చైర్మన్ ఏలూరి గోపాలరావు, జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, అధికారులు పాల్గొన్నారు.

కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలి

ప్రజాశక్తి - కంచికచర్ల : కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో పీడీయఫ్ బలపరచిన ఎంఎల్సీ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావును మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు విప్తి చేశారు. స్థానిక ఎన్జీఓ హోంలో మంగళవారం యుటిఎఫ్, సిఐటియు ఆధ్వర్యంలో ఎంఎల్‌సి ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ, కార్మిక సంఘం కార్యదర్శి కోట.కళ్యాణ్, జిల్లా సిఐటియు నాయకులు సోమేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కోశాధికారి కె.సంజీవరెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరరావు, జిల్లా కార్యదర్శి డి.హరిప్రసాద్ తదితరులు హాజరయ్యారు. సంజీవరెడ్డి మాట్లాడుతూ లక్ష్మణరావు 15 సంవత్సరాలుగా ఎమ్మెల్సీ గా ప్రజా సమస్యలుపై, కార్మిక, కర్షకుల సమస్యల సాధనకై పాటుపడే,పోరాడిన వ్యక్తి అన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి లక్ష్మణరావు మద్దతు ప్రకటించి గెలుపునకు సమిష్టిగా కృషి చేయాలని వ్షిప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కోపూరి నాగేశ్వరరావు, మహేశ్వర వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు సిహెచ్.రవి, జాహీదా తదితరులు పాల్గొన్నారు.

పి.నైనవరంలోనే ఇళ్లస్థలాలివ్వాలి : డివి కృష్ణ

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామ పరిధిలోనే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజయవాడ రూరల్ తహశీల్దార్‌కు లబ్ధిదారులతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.నైనవరం గ్రామ పరిధిలో గత ప్రభుత్వం 334 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారన్నారు. అందులో కేవలం 44 మందికి పి.నైనరం గ్రామ పరిధిలో ఇళ్ల స్థలాలు కేటాయించారన్నారు. మిగతా 286 మంది ఊరికి దూరంగా ఉండటం వల్ల నివాసయోగ్యంగా లేవన్నారు. పి.నైనవరం గ్రామ పరిధిలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గ్రామ పరిధిలోనే ప్రభుత్వం విడుదల చేసిన జీవో యం.యస్.23(27-01-2025) ప్రకారం మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ పి.నైనవరం గ్రామ పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్న రకరకాల కారణాలతో అధికారులు ఆ భూములు ఇవ్వటానికి సిద్ధపడటం లేదని జీవో నెంబర్ 23 ప్రకారం పేదలు ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విజయవాడ రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేసిన వారిలో ఇళ్ళ స్థలాల పోరాట కమిటీ సభ్యులు కళావతి, జమున విజయమ్మ, రమణ, కనకమహాలక్ష్మి, దావు శ్రీనివాసరావు భాజీ, చిన్న సట్టు. శ్రీనివాసరావు సురేష్ బాబు, సిపిఎం విజయవాడ రూరల్ మండలం కార్యదర్శి మాతంగి ఆంజనేయులు ఇళ్ళ స్థలాల లబ్ధిదారులు 200 మంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న డి.వి.కృష్ణ, లబ్ధిదారులు

విద్యార్థులు రహదారి భద్రత నియమాలు తెలుసుకోవాలి

ప్రజాశక్తి - నందిగామ : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం నందిగామ మండలం ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూల్, అనాసాగరం, కాకతీయ అపోలో స్కూల్ విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నందిగామ ఆర్‌టిఒ పద్మావతి విద్యార్థులకు రహదారి భద్రతపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ట్రాఫిక్ పోలీసులను గౌరవిస్తూ, వివేచనతో వాహనాలను వినియోగించడం మన కర్తవ్యమని విద్యార్థులకు సూచించారు. జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటడం, బస్సు ఆగినప్పుడు మాత్రమే ఎక్కడం, దిగడం చేయాలని తెలిపారు. ప్రాణం ఎంతో విలువైనది. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ప్రాంతీయ రవాణా శాఖాధికారి ఎం.పద్మావతి, మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం.పూర్ణిమ, పరిపాలన అధికారి బిఎస్‌కె ప్రభాకర లింగం ప్రభుత్వ స్కూల్ హెడ్ మాస్టర్ సిహెచ్.శ్రీనివాసరావు, కాకతీయ అపోలో స్కూల్ ప్రిన్సిపల్ కె.రవీంద్ర, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ సీనియర్ ఇన్‌స్ట్రక్చర్ సిహెచ్.రామారావు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

అదనపు డయాలసిస్ యూనిట్ల మంజూరుకు హామీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రభుత్వాసుపత్రిలో కిడ్నీ రోగులకు ఏర్పాటు చేసిన డయాలసిస్ విభాగంలో అవసరానికి సరిపడ యూనిట్లను మంజూరు చేస్తామని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పర్వతనేని సుభాష్ బాబు తెలిపారు. బుధవారం ప్రభుత్వా సుపత్రిలో రోగులకందుతున్న డయాలసిస్ సేవలను ఆయన పరిశీలించారు. ఖమ్మం, ఎన్టీఆర్ జిల్లాల నుంచి కిడ్నీ బాధితులు ఈ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలకోసం అధికసంఖ్యలో వస్తున్నందున ప్రస్తుతం ఉన్న యూనిట్లు సరిపోవట్లేదని సిబ్బంది వివరించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫండ్ నుంచి నిధులు మంజూరుకు కృషిచేస్తానని సుభాష్బాబు హామీ ఇచ్చారు. తిరువూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి వెంకటేశ్వరరావు, సభ్యులు శ్యాంసుందర్, కంచర్ల ముత్యప్రసాద్, సంకురాత్రి జనార్ధనరావు, కొమ్మినేని రాజేష్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న తిరువూరులో న్యాయసేవా శిబిరం

ప్రజాశక్తి - తిరువూరు : ఫిబ్రవరి 1న జిల్లా స్థాయిలో న్యాయ సేవా శిబిరం తిరువూరులో జరుగుతుందని రెవిన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో పోలీస్, రెవిన్యూ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా జడ్జి, కలెక్టర్ తదితర అధికారులు ఈ శిబిరంలో పాల్గొంటారని, రాజుపేట శ్రీరస్తు కల్యాణ మంటపంలో జరిగే న్యాయ సేవా శిబిరంలో రోడ్డు భద్రత, హెల్మెట్ ఆవశ్యకత, నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు డ్రోన్ పెట్రోలింగ్, సైబర్ క్రైం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

లేగదూడల అందాల పోటీలు

ప్రజాశక్తి - వత్సవాయి : డబ్బాకు పల్లి గ్రామంలో పశుపోషణలో ఆర్థికంగా ఎదగవచ్చని ఎడిహెచ్ మేనేజర్ వెస్లీ అన్నారు. పశు ఆరోగ్య శిబిరం లేగదూడల అందాల పోటీలను, రైతు సేవా కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అందాల పోటీల్లో గెలుపొందిన వాటి యజమానులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చిన్న నాగేశ్వరరావు, పశువైద్యాధికారులు భవాని ప్రసాదు, కె.శ్రీనివాసరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భారత ఎన్నికల సంఘం కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజక వర్గానికి సంబంధించి ద్వైవార్షిక ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశానుసారం బుధవారం 29వ తేదీ బుధవారం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లా వ్యాప్తంగా తక్షణమే అమలులోకి వచ్చిందన్నారు. ఈ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అమలులో ఉంటుందని కావున జిల్లాలోని అందరు అధికారులు, ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు పూర్తిగా పాటించాలన్నారు.

స్కిల్‌హబ్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ద్వారా గన్నవరంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ ఎ. పద్మావతి బుధవారం తెలిపారు. గన్నవరం పాలిటెక్నిక్ కళాశాల లోని స్కిల్ హబ్ లో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు పై ఉచిత శిక్షణ ఇస్తామని, వచ్చె నెల 4 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, నూతన సాంకేతికతను ఉపయోగించి, నిపుణుల ద్వారా శిక్షణ ఇచ్చి స్థానికంగా ఉన్నటువంటి పరిశ్రమలలో ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. కావున జిల్లాలోని ఆసక్తి ఉన్నటు వంటి యువతీయువకులు ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. ఈ కోర్సుకు పదో తరగతి,ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతి యువకులు అర్హులనీ, ఆసక్తి గల అభ్యర్థులు, పూర్తి వివరాలకు 9494005725, 8885159008 నెంబర్‌ను సంప్రదించి తమ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం గురువారం నిర్వహించ నున్నట్లు జడ్ పి, సి ఈ ఓ కె.కన్నమ నాయుడు తెలిపారు. ఎన్నికల కమిషన్ వారి నిబంధనల మేరకు సదరు సమావేశంలో ఏ విధమైన కొత్త పనులను మంజూరు చేయుటగా, నికొత్త విధాన నిర్ణయాలు చేయడంగానీ జరగదన్నారు. సాధారణ జిల్లా పరిషత్ నిర్వహణకు సంబంధించిన, అత్యవసర విషయాలపై మాత్రమే నిర్ణయాలు ఉంటాయన్నారు. కావున జిల్లా పరిషత్ సభ్యులు, వివిధ శాఖల అధికారుల సకాలంలో హాజరుకావాలని కోరారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి కొల్లు

మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, దీనిలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర మంత్రులు దావోస్‌లో పారిశ్రామికవేత్తల సదస్సులో పాల్గొని వారందరి దృష్టిని ఆకర్షించి రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులను తీసుకొచ్చారని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆయన నగరంలోని రహదారులు భవనాలు అతిథి గహంలో పెనమలూరు, పెడన నియోజకవర్గాల శాసనసభ్యులు బోడే ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్‌లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఆయన కషితో ఇప్పటివరకు రాష్ట్రానికి దాదాపు 6 లక్షల 35 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను వచ్చాయ న్నారు. రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు రావడంతో పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ నున్నాయన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రాబోయే జూన్ నాటికి తల్లికి వందనం పథకం కింద ప్రతి తల్లి ఖాతాకు రూ.15 వేలు జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు మంత్రి తెలిపారు.అలాగే పద్మ అవార్డుల్లో తెలుగు రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇవ్వడంపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు బండి రామకష్ణ, కొనకళ్ళ బుల్లయ్య, కుంచె నాని, పంతం గజేంద్ర, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోపిచంద్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

అవార్డుగ్రహీతలను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : జిల్లా ఉపాధి కల్పన ఉత్తమ అధికారిగా రెండోసారి అవార్డు పొందిన దేవరపల్లి విక్టర్ బాబు, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులుగా ఉత్తమ అవార్డు పొందిన ఎలీషా దేవ సహాయం లను ఎంఇఎఫ్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. విభిన్న రంగాల్లో వారిద్దరూ చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి జిల్లాస్థాయిలో అవార్డులు ఇవ్వడం శుభ పరిణామం అని ఎంఇఎఫ్ గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు దేవరపల్లి ఏసుబాబు అన్నారు. ఉద్యోగ బాధ్యతలను సమర్ధవం తంగా నిర్వహించడంతోపాటు సమాజ సేవలకు పునరంకితం అయిన వారినే అవార్డులు వరిస్తాయని పేర్కొన్నారు. విక్టర్ బాబు, ఎలిషాలు మరెన్నో అవార్డులు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మందా వేణుబాబు, మండల ఇన్చార్జి కోటా కష్ణ మోహన్, తిరివీధి కష్ణ బాబు, పులపాక ఏసురత్నం పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత : ఎస్‌పి

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ గంగాధరరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ మహిళల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం అవనిగడ్డ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళా సంరక్షణ లోన్ యాప్, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించాలన్నారు. సైబర్ నేరాల గురించి గ్రామాలలో కళాశాలలో విరివిగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర ఎనలేనిదని ప్రస్తుతం అవనిగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలు కాకుండా మరికొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ డిఎస్పి విద్యాశ్రీ, సిఐ యువకుమార్, అవనిగడ్డ ఎస్సై శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు .జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు ఇంటర్మీడియట్ ధియరి ఎగ్జామ్స్ మార్చి 1వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయని, 20వ తేదీ వరకు జరుగుతాయని, పరీక్షా సమయాలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ/ ఎయిడెడ్ /సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలు 55, ప్రైవేట్ జూనియర్ కళాశాలు 114, మొత్తం 169 కళాశాలలు ఉన్నాయని అన్నారు. జనరల్, ఒకేషనల్ కోర్సులలో మొత్తం మొదటి సంవత్సరం 24,557 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 20,873 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 63 థియరీ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. ప్రశ్నాపత్రాలు లీకేజీ కాకుండా తగిన భద్రతతో డిస్ట్రిక్ట్ స్ట్రాంగ్ రూములో భద్రపరచాలని, అక్కడ నుంచి వివిధ పోలీస్ స్టేషన్లకు, అక్కడినుండి పరీక్షా కేంద్రాలకు తరలించినప్పుడు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా రూరల్ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుటకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ప్రజా రవాణా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహణ మానిటరింగ్ చేయాలన్నారు. డిఆర్వో కె చంద్రశేఖరరావు, ఆర్ ఐ ఓ పిబి సాల్మన్ రాజు, జిల్లా పరీక్షల కమిటీ ప్రత్యేక అధికారి ప్రసాద్ శాస్త్రి, సభ్యులు ఎన్ వి నరసింహారావు, పి నాగ రవి, జి వెంకటరమణ సమావేశంలో హాజరు కాగా, డీఈవో పివిజే రామారావు డిపిటిఓ వాణిశ్రీ, డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ ఎస్ శర్మిష్ట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

మూడవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి యూజి మూడవ సెమిర్ ఫలితాలను బుధవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా పి. వీర బ్రహ్మాచారి తెలిపారు. 6006 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 2962 మంది ఉత్తీర్ణత సాధించారని, ఉత్తీర్ణత శాతం 49.31 వచ్చినట్లు బ్రహ్మాచారి తెలిపారు. పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు ఫిబ్రవరి 12 వరకు వెబ్సైట్ లో సూచించిన రుసుంను చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చని, పునః మూల్యాంకన పూర్తి వివరాలను వెబ్సైట్లో www.kru.ac.in పొందుపరచినట్లు ఆయన తెలియజేశారు.

అలాగే కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి లా 5/9 సెమిస్టర్ ఫలితాలను బుదవారం విడుదల చేశామని పరీక్షల నియంత్రణాధికారిడా. పివీర బ్రహ్మాచారి తెలియజేశారు. పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు ఫిబ్రవరి 10 వరకు వెబ్సైట్లో సూచించిన రుసుమును చెల్లిచి దరఖాస్తు చేసుకొనవచన్నారు.

కేసీపీ కర్మాగారాన్ని సందర్శించిన జడ్పీ స్కూల్ విద్యార్థులు

కెసిపిని సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వత్తి విద్యాకోర్సుల విద్యార్థులు బుధవారం కేసీపీ చకెర కర్మాగారాన్ని సందర్శించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ ట్రేడ్ విద్యార్థుల క్షేత్రస్థా యి సందర్శనలో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్, లెర్నెల్ సౌజన్యంతో పంచదా ర కర్మాగారాన్ని సందర్శించి చెరకు రవాణా, గానుగాడే యంత్ర పరికరాల పనితీరు, ఉ త్పత్తి విధానం పరిశీలించగా కర్మాగార ఉద్యోగులు, సిబ్బంది అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె జోత్స్నదేవి, ఒకేషనల్ ట్రైనర్ కె వినోద, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్ ఏర్పాటుకు స్థలం పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు బుధవారం స్థలాన్ని అధికారులు పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన అన్న క్యాంటీన్ ఏర్పాటుకు ప్రధాన రహదారిలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట గల స్థలాన్ని అన్నా క్యాంటీన్‌కు కేటాయించేందుకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ స్పెషల్ ఆఫీసర్ టి విజయ సారథి, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, వీఆర్వో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో జీవితాలు నాశనం : సిఐ

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులు జీవితంలో అనుకున్నది సాధించాలంటే డ్రగ్స్ కి, చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని గన్నవరం సీఐ బి.వి శివప్రసాద్ అన్నారు. బుధవారం గన్నవరం మండలం కేసరపల్లి వేములపల్లి కోదండ రామయ్య కళాశాలలో గన్నవరం పోలీస్ సర్కిల్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. శివప్రసాద్ మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనదని,ఈ దశలో మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం సర్వ నాశనం అవుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ అమ్మినా, వినియోగించినా చట్టరీత్యా నేరమని అందుకు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని చెప్పారు. డ్రగ్స్ విక్రయించే వారి దష్టి కళాశాలలోని పిల్లలపై పడిందని, వారిని టార్గెట్ చేసుకుని డ్రగ్స్ కి అలవాటు చేసి డబ్బు సంపాదిస్తున్న వ్యక్తులు ఉన్నారని, వారి యెడల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, పోలీసులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సత్కారం

ప్రజాశక్తి - నందిగామ : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ తహశీల్దారుగా ఎంపికై జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసాపత్రం అందుకున్న నందిగామ తహశీల్దార్ సురేష్ అభినందనీయులని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నందిగామ సబ్ బ్రాంచ్ సభ్యులు తెలిపారు. మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ కార్యాలయ సిబ్బందితో ఎప్పటికప్పుడు మమేకమై, అందరితో కలిసిమెలిసి పనిచేస్తున్న అధికారి సురేష్ బాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి పటాపంచల రామారావు కోశాధికారిజి గంటా విజయకుమార్, ఆర్‌బి వేణుకుమారిజి తదితరులు పాల్గొన్నారు.

నల్లతామర పురుగులతో తీవ్ర ఇబ్బందులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మారిన వాతావరణ పరిస్థితుల వల్ల మామిడి పంటల పాలిట శత్రువు అయిన నల్లతామర పురుగు చూపటం వల్ల ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం ఉదయం మండల కేంద్రంలో ప్రజలు ఆరుబయటకు వచ్చేందుకు చాలా ఇబ్బందులు పడ్డారు. నల్లతామర పురుగులు నివాస ప్రాంతాల్లో చేరడంతో బయటకు వచ్చిన వారి ముఖంపైపాకడం, అవి పాకిన చోట్ల దురద మంట రావడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : ప్రస్తుతం వాతావరణ రీత్యా సీజనల్ వ్యాధులు పెరుగుతున్న కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే రోగాల బారి నుండి ముఖ్యంగా దోమల బారి నుండి కాపాడవలసిన బాధ్యత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఉందని ఈ సందర్భంగా పంచాయతీ ఇఒ హరికృష్ణ కుమార్, సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరికి విస్సన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ వాతావరణ రీత్యా అనేక సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులకు ప్రజా ప్రతినిధులు ఉందన్నారు. ప్రధానంగా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి జ్వరాలతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, దోమలు, మామిడితోటలో ఉన్న తెల్లపేను ఇతర కీటకాలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు సిపిఎం మండల కమిటీ మేకల జ్ఞాన రత్నం గద్దల రామకృష్ణ రంగరాణి తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయిన మిర్చి పంట పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గరికపాడు డాక్టర్ కెఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం, ఉద్యాన శాఖ జిల్లా ఆధ్వర్యంలో మండలంలోని రామచంద్రుని పేట, తక్కెళ్లపాడు గ్రామాల్లో మిర్చి పంటలో క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్శనలో వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.కృష్ణంరాజు, ఉద్యానవన శాఖ అధికారి పి.బాలాజీ నాయక్, గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.అచ్యుత రాజు, కె.వి.కె.శాస్త్రవేత్తలు డాక్టర్ పి.ఎస్.శివప్రసాద్ (సేద్య విభాగం) డాక్టర్ ఐ.వెంకట్ రెడ్డి (విస్తరణ విభాగం), జగ్గయ్యపేట ఉద్యాన అధికారి టి.వర్ధిని పాల్గొన్నారు. ఈ సందర్శనలో మిరప పంటలోని వడలు తెగులు ఉధృతిని గమనించారు. ఈ సందర్భంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ తెగులు ప్రత్యేకంగా పూత సమయంలో గమనించాలన్నారు. విత్తన శుద్ధి, నేలలో సవరణ మాత్రమే ఈ తెగులను నియంత్రణానికి వీలే లేదా పాటుల సమయంలో మాత్రమే అవకాశం ఉంది కనుక తెగులు రాక ముందే రైతు సోదరులు ఈ విధానాల మీద అవగాహన పెంచుకోవాలని అన్నారు.

సర్పంచ్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం చంద్రుపట్ల గ్రామ సర్పంచ్ భూబత్తుల బాలకొండయ్య తల్లి బూబత్తుల లక్ష్మీదేవి అనారోగ్య కారణంగా బుధవారం మృతిచెందారు. వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్, బాలకొండయ్య కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, విస్సన్నపేట వైసిపి టౌన్ ప్రెసిడెంట్ నెక్కళపు కుటుంబరావు, వైసిపి నాయకులున్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రాష్ట్ర ఉపాధ్యాయ సేవాదళ్ రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను రెడ్డిగూడెం డిపిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కూనవురాజుపర్వలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. డిపిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మెటీరియల్ సిడి గ్రూపు విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుందని ఉపాధ్యాయ సేవాదళ్ కార్యక్రమాల్లో భాగంగా ఇంత మంచి స్టడీ మెటీరియల్ రూపొందించి ఇచ్చిన డిపిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి .శ్రీనుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డిపిఆర్‌టియు మండల అధ్యక్ష కార్యదర్శులు నాగబండి నాగేశ్వరరావు, వి.ఎస్.శంకర్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఈ సంచిక బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి పి.రవికుమార్ సిఆర్‌పి రాములు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం మోడల్ ప్రశ్నాపత్రాల సంచికలను విద్యార్థులకు పంపిణీ చేశారు.

రహదారిపై ప్రయాణం నరకప్రాయం

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని మర సు మలి గ్రామం నుండి మరుసుమల్లి తండా వెళ్లే రహదారి ప్రమాద భరితంగా మారటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారిపై వేసిన తారు పోయి కంకర రాళ్ళ బయటపడటంతో సూదుల్లా రాళ్ళు ఉండటంతో ద్విచక్ర వాహనాలు, పాద చారులు, ఆటోవాలాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరుసుమల్లి తండాలో సుమారు 500 వరకు జనాభా నివసిస్తున్నారు. వీరికి చిన్నపాటి అవసరం ఉన్న ఈ రహదారి నుండే రావలసి ఉంటుంది. వీరందరూ కూలి పనులు, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారు. మైలవరం, పుల్లూరు, తిరువూరు, తెలంగాణ రాష్ట్రం సరిహద్దు ఉన్న జామలాపురం వెళ్లాలన్న ఈ రహదారి ద్వారానే వెళ్లాల్సి ఉంటుంది. సుమారు మూడు కిలోమీటర్ల వరకు ఈ రహదారిపై కంకర రాళ్ళు సూదుల్లా ఉండటంతో ప్రయాణం నరక ప్రాయంగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి ఈ రహదారికి మరమ్మతులు చేయాలని తండా గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ఉన్న మరుసుమల్లి తండా రహదారి

పల్లె పండుగ రహదారుల ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో పల్లెలు ప్రగతి బాట పడుతున్నాయని మైలవరం ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో శంకుస్థాపన చేసిన రహదారుల నిర్మాణం పూర్తి కాగా, వాటి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తాజాగా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో రూ.1.65 కోట్ల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ఎంఎల్‌ఎ కృష్ణప్రసాదు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో సిమెంట్ రహదారుల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు.

గ్రామాల్లో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలంలోని నరుకుళ్లపాడు, రెడ్డిగూడెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు అగ్రి కనెక్ట్ ఫ్లస్ ప్రోగ్రాం ద్వారా స్కూల్ విద్యార్థులకు వ్యవసాయ, అనుబంధ శాఖలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా నరుకుళ్లపాడు ఎంపిపి స్కూల్ 4,5 తరగతుల విద్యార్థులకు వ్యవసాయం, ఉద్యాన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక పథకాలపై అవగాహన కల్పించారు. వరి పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి బి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మామిడి తోటల్లో నల్లతామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది. మామిడి తోటలో సాయంత్రం వేళ మంటలు వేయడం, నీలి జిగురు అట్టలు పెట్టడం ద్వారా ఈ పురుగును కొంతవరకు అదుపు చేయవచ్చన్నారు. రసాయనికంగా థియామెథోక్సమ్, పిప్రోనిల్, టోల్ఫెన్ ప్రైడ్, క్లోతిడిన్, మందులను మార్చి మార్చి పిచికారీ చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.సురేష్, పట్టు పరిశ్రమ అధికారి ఎన్.శ్రీనివాసరావు, స్కూల్ ఉపాధ్యాయులు ఎఇఒ పవన్ కుమార్, హెచ్ఇఒ శ్రీహరి, విఎ ఎ.రాకేష్, సుబ్బారావు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

కంచికచర్ల : కంచికచర్ల మండలంలోని గండేపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో నందిగామ వ్యవసాయ సహాయ సంచాలకులు కె శ్రీనివాస్ పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులు, రైతులకు పంటల సాగు, నేల సంరక్షణ, నాణ్యమైన పంటలను సాగు చేయడం ద్వారా మన ఆరోగ్యం కాపాడుకోవడం, సబ్సిడీలో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు, విద్యార్థులు, రైతులతో కలిసి మొక్క జొన్న పొలం సందర్శించారు. ఈ కార్యక్రమంలో, మండల వ్యవసాయ అధికారి కె.విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు గోపీనాథ్ పాల్గొన్నారు. **తిరువూరు :** రైతులతో కలిసి వరి పొలాలను పరిశీలించారు. వరిలో ఆకు ముడత పురుగు ఆశించినపుడు కనిపించే గుర్తులు, యాజమాన్య పద్ధతులను మండల వ్యవసాయ అధికారి పి.పద్మ రైతులకు వివరించారు. తిరువూరు మండలంలోని గానుగ పాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆమె రైతులతో కలిసి నిర్వహించారు. గొంగళి పురుగు ఆకు ముడతలో ఉండి పత్ర హరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు తెల్లబడతాయని చెప్పారు. పోటాకు దశలో ఈపురుగు ఆశిస్తే నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు. వరి దుబ్బుకు ఒక లార్వా లేక రెండు పురుగు పోకిన ఆకులు గమనించినపుడు పిలక దశలో క్లోరిపైరిఫోస్ 20 ఇసి 2.5 మిల్లీ లీటర్లు లేదా ఆసిఫేట్ 75 ఎస్‌పి 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా హైస్కూల్ ఉపాధ్యాయులు సుదర్శన్, 9,10 తరగతుల విద్యార్థులు పొలం పిలుస్తోంది. కార్యక్రమంలో పాల్గొని వరిసాగు గురించి రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కె.స్వప్న, వ్యవసాయ విస్తరణ అధికారి జి.అరుణ్ కుమార్, సిబ్బంది బి.చరణ్ తేజ, సువర్ణ రాజు, ఎహెచ్ఎ వి.నర్సిరెడ్డి, రైతులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** చంద్రుపట్ల గ్రామంలోని ఎంపియుపి స్కూల్ వద్ద బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ముందుగా వ్యవసాయ పద్ధతులను గురించి వివరించి, విద్యార్థులతో వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయం పట్ల విద్యార్థులకు కలిగించిన అవగాహన మీద విద్యార్థులు తెలుసుకున్న వ్యవసాయ వివరాలను, పద్ధతులను వ్యాస పూర్వకంగా రాయించి అందించారు. ఈ కార్యక్రమంలో చంద్రుపట్ల స్కూల్ ప్రధానోపాధ్యాయులు గ్రామ ఉద్యాన సహాయకురాలు కీర్తి, రైతులు పాల్గొన్నారు.

6న నందిగామ ఎంఎంసి షాపులకు వేలం పాటలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చెందిన జాతీయ రహదారి 65కు అభిముఖంగా ఉన్న షాపులకు ఫిబ్రవరి 6న ఉదయం పదకొండు గంటలకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎఎంసి పరిధిలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 1,2,6,9, ఫస్ట్‌ఫ్లోర్‌లో 10 నుండి 17 వరకు వెరసి 12 షాపులకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాటలో పాల్గొనే వారు రూ.10 వేలు డిపాజిట్ 5వ తేదీ లోపు చేయాలని కోరారు.

బుద్ధ విహార్ పార్కును సందర్శించిన పిరమిడ్ మెడిటేషన్ ఛానల్ ప్రముఖులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పిరమిడ్ మెడిటేషన్ చానల్ వారు భారతదేశ వ్యాప్తంగా చేపట్టిన ధ్యానభారతం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బుద్ద విహార్ పార్క్‌లోని గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రంను బుధవారం సందర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది ధ్యానులను కలిసి వారి వారి అనుభవాలు, ధ్యానంలో రాకముందు మరియు వచ్చిన తర్వాత వారికి జరిగిన మేలు అనే విషయంపై ధ్యానులందరిని ఇంటర్వ్యూ చేసి వారి, పిరమిడ్ మెడిటేషన్ ఛానల్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా 140 దేశాలలో లైవ్ టెలికాస్ట్ చేయటం ద్వారా ధ్యానం విశిష్టతను అందరికీ తెలియజేయాలి అనే ఉద్దేశంతో వారు ధ్యాన భారతం కార్యక్రమం చేపట్టారు. గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రంలో 20 మంది ధ్యానులతో ఇంటర్వ్యూ చేసి లైవ్ టెలికాస్ట్ చేశారు. జగ్గయ్యపేట బుద్ధ విహార్ పార్క్ లోని గౌతమ బుద్ధుని విగ్రహం, ధ్యాన కేంద్రం, ధనం బోదు బౌద్ధ స్తూపం ప్రాముఖ్యత గురించి కూడా వారు ప్రత్యేకంగా వారి ఛానల్ ద్వారా 140 దేశాల ప్రజలకు తెలిపారు.

నేరాల నివారణకు మూడో నేత్రం

ప్రజాశక్తి - వత్సవాయి : మూడో నేత్రంతో అన్యాయాలు అక్రమాలనూ తేలికగా కనిపెట్టవచ్చని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో పోలీస్ స్టేషన్లో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాలుగు కోడల సెంటర్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటం వలన నేరస్తులను త్వరగా గుర్తుపట్టవచ్చని పట్టుకోవచ్చని తెలిపారు. ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నిఘా మరింత ప్రతిష్టంగా ఉంటుందని సిసి కెమెరాలు ప్రాముఖ్యతను తెలిపారు. గ్రామాల్లో ప్రధాన కూడలి వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఉంటుందని గ్రామస్తులకు ప్రజాప్రతినిధులకు తెలిపారు.

సిడిఎంసిడి సర్వే పరిశీలన

ప్రజాశక్తి - వత్సవాయి : గ్రామాల్లో ఇంటింటికి నిర్వహిస్తున్న సిడిఎంసిడి సర్వే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా డిఐఓ అండ్ హెచ్ఇ సుహాసిని అన్నారు. పెనుగంచిప్రోలు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సుజిని ఆధ్వర్యంలో చేస్తున్న సిడిఎంసిడి సర్వే తీరును డాక్టర్ సుహాసిని పరిశీలించారు.

పెడనలో కలంకారీ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పెడనలో కలంకారి క్లస్టర్ ఏర్పాటు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో రెవెన్యూ, పరిశ్రమలు, చేనేత, పెడన మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి పెడనలో కలంకారి క్లస్టర్ ఏర్పాటు, అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈలో భాగంగా పెడనలో కలంకారి క్లస్టర్ ఏర్పాటుకు రెవెన్యూ, టూరిజం, చేనేత జౌళి, మున్సిపల్ అధీనంలో ఉండి గుర్తించిన స్థలాలు ఎంఎస్ఎమ్ఈ బదిలీకి చర్యలు తీసుకోవా లన్నారు. క్లస్టర్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలన్నారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పెడనలో కలంకారీ క్లస్టర్ పనులు వేగంగా జరిగేలా చూడాలని, తద్వారా కార్మికుల ఉపాధికి కృషి చేయాలని అన్నారు. నియోజక వర్గంలో 15 వేల మంది పైగా కలంకారీ పరిశ్రమపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతు న్నారన్నారు. ఈ క్లస్టర్ ద్వారా కలంకారీని ఆధునికరించి డిజైన్ డెవలప్మెంట్, బ్లాక్ మేకింగ్, కలంకారిలో వాడే రా మెటీరియల్ బ్యాంక్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం ద్వారా తక్కువ ధరలకే రా మెటీరియల్ దొరకటానికి వీలవుతుందన్నారు. తద్వారా కార్మికులకు లబ్ది చేకూరుతుందన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, క్లస్టర్ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ బి ప్రసాద్ కార్యదర్శి జంపాల శ్రీను, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, బందర్ ఆర్ డి ఓ కే. స్వాతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం. ఆర్ వెంకట్రావు, పెడన మున్సిపల్ కమిషనర్ ఎం గోపాల్ రావు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-పమిడిముక్కల: గ్రామీణ ప్రాంతాలలో పశు సంపద ఎంతో ముఖ్యమని, వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆశాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మా అన్నారు. బుధవారం మండలంలోని కపిలేశ్వరపురంలో పశు వైద్య శిబిరంలో పశువులకు గొర్రెలకు మేకలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు పాడి ఎంతో ముఖ్యమైనదని, పశువుల ఆరోగ్యానికి రైతులు సంరక్షణ చర్యలు తీసుకోవా లన్నారు. ఈ వైద్య శిబిరంలో గేదెలు, గొర్రెలు, మేకలకు వైద్యపరీక్షలు మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, డాక్టర్ శ్రీనివాసరావు, శశికమార్, సుజని, కపిలేశ్వరపురం పశువైద్యాధికారి వెంకటేష్, వీరంకిలాకులు పశు వైద్యాశాఖాధికారి రామ్ నరేష్, కృష్ణాపురం పశు వైద్యాధికారి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : పల్లా

ప్రజాశక్తి-మోపిదేవి : దేశంలో ఎన్ని పార్టీలు ఉన్నా కార్యకర్తల సంక్షేమం కోరి కార్యకర్తల కోసం నిరంతరం శ్రమించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు . బుధవారం మోపిదేవిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక పూజల్లో పాల్గొని నాగపుట్టలో పాలు పోశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నారా లోకేష్ కృషితో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు ఒక కోటి లక్షకు చేరుకున్నాయని తెలిపారు. ఫిబ్రవరి రెండవ వారం లోపు నామినేటెడ్ పదవుల భర్తీ పూర్తి అవుతుందని అన్నారు. కూటమి పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యేలుగా ఉన్న చోట స్థానికంగా ఉన్న డిమాండ్ను అనుసరించి ఇంచార్జీల నియామకం చేపడతామని పల్లా తెలిపారు. కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజక వర్గంలో కార్యకర్తలకు భరోసా కల్పించేలా రాష్ట్ర పార్టీ చర్యలు తీసుకోవాలని వచ్చిన అభ్యర్ధనపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళతానని పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఆలయ సిబ్బంది ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు..

పంట పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : మినుము పంటపై లద్దె పురుగు ఆశిస్తే దాని నివారణకు ఏమా యాక్షన్ బెంజిన్ 50 గ్రాములు లేదా రెమన్ 200 గ్రాములు ఎకరానికి జల్లాలని పమిడిముక్కల వ్యవసాయ అధికారి గణేష్రెడ్డి తెలిపారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని పంట పొలాలను ఆయన పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరత లేదని, రైతుల ఆందోళన చెందవద్దని అన్నారు. యూరియా పంటలకు తక్కువ మోతాదులో వాడాలని రైతులకు సూచించారు. మండలంలో 200 పైగా టన్నులకుపైగా యూరియా సరఫరా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన కౌలు రైతుకు నష్టపరిహారం ఇవ్వాలి

పాడైన పంటను చూపిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కంకిపాడు : ఆరుగాలం కష్టపడి ఎండనక, వాననక, చలి అనక వ్యవసాయం చేస్తున్న కౌలు రైతును నిర్దాక్షిణంగా గెంటివేసి, పంటను ట్రాక్టర్లతో దున్ని పాడుచేసిన వారిపై చర్యలు తీసుకొని కౌలు రైతుకు రక్షణ కల్పించి, నష్టపరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యనమలకుదురు గ్రామంలో కరకట్ట పక్కన 2 ఎకరాల 65 సెంట్ల భూమిని, గత 40 సంవత్సరాలుగా మేకల సాంబశివరావు, అతని కుమారుడు మేకల రవికుమార్ లు కౌలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. కాగా మంగళవారం అర్ధరాత్రి రియల్ ఎస్టేట్ భూకబ్జాదారులు ఈ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి అందులో ఉన్న పంటలు అరటి, బెండ, తోటకూర, అలసంద పంటలను ట్రాక్టర్లతో పైరు మొత్తం పాడు చేశారన్నారు. అంతేకాకుండా దౌర్జన్యంగా లారీలతో ఎర్రమట్టి తీసుకొచ్చి రోడ్లు పోశారన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా పైరును దున్నివేసిన వారిపై తగిన చర్యలు తీసుకొని, కౌలు రైతుకు రక్షణ కల్పించి, నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కౌలు రైతు సంఘం పెనమలూరు మండల కార్యదర్శి మాదు నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి,షేక్ ఖాసిం,యు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ప్రోత్సాహక నగదు బహుమతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యా ప్రోత్సాహక సేవాకార్యక్రమాల్లో రోటరీక్లబ్ ముందంజలో ఉంటుందని క్లబ్ అధ్య క్షుడు చొప్ప రపు నాగసుబ్రమణ్యం అన్నారు ఏజీఅండ్ఎస్జీఎస్ కళాశాల డిగ్రీ విద్యార్థి ని అబ్దుల్ షాహినా బేగంకు ప్రోత్సాహక బహుమతిగా రోటరీక్లబ్ సభ్యుడు కే నాగేశ్వర రావు సహకారంతో రూ.15వేల నగదు బుధవారం అందచేశారు. వీఆర్ కేఎం హైస్కూ ల్ హెచ్ఎం యలమంచిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు చింత నాంచారమ్మ సంతాప సభ

ప్రజాశక్తి-మోపిదేవి : మండలం పరిధిలోని ఉత్తర చిరువోలు లంక గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాజీ గ్రామపంచాయితీ వార్డు సభ్యురాలు చింత నాంచారమ్మ సంతాప సభ గురువారం జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మోపిదేవి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు నడకుదుటి జనని కుమారి మాట్లాడుతూ తాను సర్పంచ్గా పనిచేసిన హయాంలో నాంచారమ్మ గ్రామ అభివృద్ధికి విశేషంగా సహకరించాలని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాంచారమ్మ సంతాప సభకు మేళమర్రిలంక, ఉత్తర చిరువోలు లంక గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో రావాలని విజ్ఞప్తి చేశారు.

పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించి రైతులను ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూచిపూడిలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఏటా నష్టాలతో సతమతమవుతున్న రైతులపై పెరిగిన ఎరువుల ధరలు రైతులకు, కౌలు రైతులకు అదనపు భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించే అధికారం రైతులకు లేదుకానీ రైతులు పంటలు పండించడానికి ఉపయోగించే ఎరువులకు ధరల పెంచే అధికారం కంపెనీలకు ఉందని అసహనం వ్యక్తం చేశారు. ఇది ఈ దేశ దౌర్భాగ్య స్థితి అని ఎద్దేవా చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ చట్టం చేయాలని ఏళ్ల తరబడి రైతులు కోరుతున్న పట్టించుకోని ప్రభుత్వాలు రైతులపై దమనకాండ చేస్తూ రైతుల ప్రాణాలు తీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . వందలాదిమంది రైతులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలను పరిష్కరించడంలో చీమ కుట్టినట్లు లేదని విమర్శించారు. రైతులకు అవసరమైన కాంప్లెక్స్ వీరుల ధరలను కంపెనీలు పెంచుకుంటూ పోతున్నాయి. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో మాత్రం ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు రైతు సేవ కేంద్రాల్లో రాయితీ ధరలకు అందుబాటులో ఉంచి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం గురువారం నిర్వహి స్తున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహి స్తామని, నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సలహాలు సూచనలు ఫోను ద్వారా తెలపాలని కోరారు 99592 25 466 నెంబర్కు ఫోన్ చేసి తమ సలహాలు సూచనలు తెలియజేయాలని కోరారు.

రాష్ట్ర పండుగగా ఆత్మార్పణ దినోత్సవం : విస్సంశెట్టి

ప్రజాశక్తి-మోపిదేవి : వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం రాష్ట్ర పండుగ గా జరపడం ఆర్యవైశ్యుల సంక్షేమం పట్ల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశు ద్ధిని తెలియజేస్తుందని కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ఆధ్యాత్మిక కమిటీ మాజీ చైర్మన్ విస్సం శెట్టి మొగిలేశ్వర గుప్తా పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీ శుక్రవారం ఆర్యవైశ్యు ల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం రోజున పెనుగొండలోని వాసవి దేవాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తుండడం పట్ల గుప్తా హర్షం వ్యక్తం చేశారు. మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తుల వసతి సముదాయం రామకృష్ణ గ్రాండ్లో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుతున్నట్లు తెలిపారు.

గిడ్డంగుల పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్రంలో బయట పడుతున్న రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపి, రైతు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర వచ్చేలా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వైస్ చైర్మన్ సురేష్కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక అరవపేటలోని గోడౌనును అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆహారభద్రతలో భాగంగా రాష్ట్ర గిడ్డంగుల్లో నిల్వచేస్తున్న ధాన్యానికి తగు భద్రత కల్పించడానికి అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయని, కొన్నిచోట్ల మరమ్మతుల అవసరాలను గమనించి వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన సరిచేయిస్తున్నామన్నారు.

వేటూరికు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : తెలుగు సినీ గేయ రచయిత కీర్తిశేషులు వేటూరి సుందర రామ్మూర్తి జయంతి వేడుకలు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో నిర్వహించారు. బుధవారం వేటూరి చిత్రపటానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేటూరి దివిసీమ వాసి కావడం మనకు గర్వకారణం అన్నారు. తెలుగు సినీ పాటల స్థాయిని పెంచే ఎన్నో అద్భుత మైన గీతాలు వేటూరి కలం నుంచి జాలువారాయి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, కూటమి నాయకులు మండలి రామ్మోహన్రావు, కోట సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

అనాధ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-మోపిదేవి : ఎవరూ లేని అనాధ ఏ రోజు కారోజు భిక్షాటన చేసి బతుకుతున్న వృద్ధుడు హఠాత్తుగా ప్రాణాలు కోల్పోయాడు. మోపిదేవి కాలనీ సమీపంలో హైవేపై మతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మోపిదేవి ఎస్ఐ వైవి సత్యనారాయణ, మోపిదేవి సర్పంచ్ నందిగం మేరీరాణి, కార్యదర్శి ఎం శ్రీనివాసరావులు అంత్యక్రియల జరపడానికి కృషి చేశారు. మోపిదేవి ఉప సర్పంచ్ కోనేరు సుందర్ సింగ్ పారిశుధ్య సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని శ్మశాన వాటిక కు తరలించి ఖననం చేశారు.

ధార్మిక సంస్థలు సేవలందించాలి

ప్రజాశక్తి - గుడివాడ : మంచి లక్ష్యంతో దాతలు ఏర్పాటు చేసిన ధార్మిక సంస్థలు ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందించాలని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ సెంటర్లోని దేవాదాయ ధర్మాదాయ సంస్థకు చెందిన ఘంటసాల నాగభూషణం వైశ్య అన్నదాన సత్రం ఆధ్వర్యంలో పేద వైశ్య విద్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్షిప్లు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార నిమిత్తం నగదు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరి జగన్మోహనరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి జోశ్విక అర్షికి ఐబిఆర్ ఎచీవర్ అవార్డు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : స్థానిక డి.ఎ.వి పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఉప్పులూరి జోశ్విక అర్షి ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంయుక్తంగా అంతర్జాల వేదికగా డిసెంబర్ 2న నిర్వహించిన ఐబిఆర్ ఎచీవర్ పోటీలో పాల్గొని 29 సెకన్ల 30 మిల్లీ సెకన్లలో 60 తెలుగు సంవత్సరాల పేర్లు చెప్పి ప్రతిభ కనబరిచి అతి పిన్న వయస్సులోనే ఐబిఆర్ ఎచీవర్ అవార్డు సాధించి ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కించుకుంది. చిన్నారి ప్రతిభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మన్మోహన్, ఉపాధ్యాయులు, జెన్ కో యాజమాన్యం తరపున చీఫ్ ఇంజనీర్ టి.నాగరాజు, డిప్యూటీ సెక్రెటరీ పి.వి.ఎస్.ఎస్.నాగేశ్వరావు చిన్నారికి శుభాకాంక్షలు తెలిపి జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

వీధిలైట్ల కోసం హైకోర్టును ఆశ్రయించిన రైతు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో రైతు గంటా వెంకటేశ్వర్లు వీధిలైట్ల కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. మునగచర్ల గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి, నందిగామ మండలం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఎఇ నందిగామ మండల డెవలప్మెంట్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను పలుమార్లు సంప్రదించినా కనీసం స్పందించడం లేదని, వీధిలైట్ల కోసంహైకోర్టుకు వెళ్లినట్లు రైతు తెలిపారు.

గ్రామ పంచాయతీల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పంచాయతీల పరిశీలనలో భాగంగా మండలంలోని ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్, విస్తరణాధికారి కె.పద్మావతి బుధవారం పరిశీలించారు. అన్నవరం, అనుమంచిపల్లి, బలుసుపాడు, బూదవాడ, గండ్రాయి, జయంతిపురం, కె.అగ్రహారం, మల్కాపురం, షేర్ మహమ్మద్ పేట గ్రామ పంచాయతీలలో పర్యటించారు. ఈ పర్యటనలో గ్రామ పంచాయతీలలోని ఆయా షెడ్‌లను పరిశీలించి పంచాయతీ సిబ్బందిని వివరాల్ అడిగి తెలుసుకున్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ఎరియర్స్ చెల్లించాలి

విజయవాడ : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ రోజు ట్రాన్స్ కో విజయవాడ జోనల్ చీఫ్ ఇంజనీర్ పి.సూర్య చంద్రంకు సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.రాజగోపాల నాయుడుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎస్.విజయరావు, రీజనల్ కార్యదర్శి పి.అనీల్ కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్ కుమార్, రమణ ప్రసాద్, సూరిబాబు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.రాజు, జి.కనకలింగేశ్వరావు, ట్రాన్స్ కో కార్మికులు పాల్గొన్నారు.

అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

నీట్, జెఇఇల్లో ఉత్తమ ర్యాంకుల కోసం ఆకాష్ 'ఎయిమ్'

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో మెడిసిన్, ఇంజినీరింగ్ సీట్ల సాధన కోసం అత్యుత్తమ ర్యాంకుల సాధనే లక్ష్యంగా ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎఇఎస్ఎల్) సంస్థ ఎయిమ్ ఫర్ ఎక్సలెన్స్ (ఎఐఎం) పేరుతో సరికొత్త ప్రోగ్రామ్‌కు రూపకల్పన చేసింది. విజయవాడలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆకాష్ అసిస్టెంట్ డ్కెరెక్టర్ సిహెచ్‌విఎస్ నరేష్ ఈ ప్రోగ్రామ్ వివరాలు తెలిపారు. స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎయిమ్ ప్రోగ్రామ్ కోసం ప్రత్యేకంగా విద్యార్థులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక ఫీజులు వసూలు చేయబోమని తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఏకీకృత సిలబస్ ప్రకారం అత్యుత్తమ బోధనను, మెటీరియల్‌ను అందిస్తామని వివరించారు. దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్, ఐఐటిలు, ఎన్‌ఐటిల్లో ఎక్కువ మంది విద్యార్థులు సీట్లు సాధించేలా దిశా నిర్దేశం చేయడం, ఆ దిశగా అన్ని వనరులను సమకూర్చి పరీక్షకు సన్నద్ధం చేయడమే ఎయిమ్ అంతిమ లక్ష్యమని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఆకాష్ ఈ

ప్రోగ్రామ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని, విజయవాడతో పాటు గుంటూరులోని తమ క్యాంపస్‌లలో ఈ సదుపాయం ఉంటుందని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. స్క్రీనింగ్ టెస్ట్‌తోపాటు మరిన్ని పూర్తి వివరాల కోసం విజయవాడ, గుంటూరులలో ఉన్న తమ క్యాంపస్‌లను సంప్రదించాలని సూచించారు. అనంతరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ మహేంద్ర, ఏరియా ఆపరేషన్ హెడ్ అర్జున్, అకడమిక్ హెడ్ మెడికల్, దినేష్, జితేంద్ర, అకడమిక్ హెడ్ ఇంజినీర్ మూర్తి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సెంట్రల్ నగర కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.ప్రసాద్, బి.మోహన్ మాధవ్

ప్రజాశక్తి - విజయవాడ : ఎస్ఎఫ్ఐ విజయవాడ సెంట్రల్ నగర మహాసభలు బి.ఆర్.టి.ఎస్ రోడ్‌లో సిఐటియు కార్యాలయంలో నిర్వహించుకున్నారు. ఈ మహాసభలలో ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మోహన్, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్ ఫీజు రీయింబర్స్ వెంటనే విడుదల చేయాలని, నగరంలో రాధ నగర్ జూనియర్, ఎస్ఆర్ఆర్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలకు నిధులు కేటాయించి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, నూతన భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు సమస్యలు పరిష్కారించాలని, పెండింగ్ మెస్ అండ్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన కాయకత్వం నగరంలో విద్యార్థులు

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని వారన్నారు. నూతన కార్యదర్శిగా బి.మోహన్ మాధవ్, నూతన అధ్యక్షులుగా ఎస్. ప్రసాద్, సహాయ కార్యదర్శిగా వి. షణ్ముఖ, టి. ప్రణీత, ఎస్.కె లోకేష్, టి. శ్యామ్, ఎం.రాజేష్, ఉపాధ్యక్షులుగా బి. రాణి, ఎం. జ్వలిత, వి. జక్రి రెడ్డి, ఎన్.జీవన్ మరో 12మందితో విజయవాడ సెంట్రల్ నగర నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేరాలు అరికట్టేందుకు డ్రోన్, సీసీ కెమెరాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాల్లో డ్రోన్ కెమెరా ద్వారా నేరాలను, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో సమావేశం నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారులు పర్యవేక్షణలో నందిగామ ఎసిపి ఎబిజి తిలక్, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అసాంఘిక కార్యక్రమాలు, నేరాలపై డ్రోన్, సిసి కెమెరాల ద్వారా గ్రామాల్లో నిఘా పెట్టి ఈవ్‌టీజింగ్, మత్తు పదార్థాల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు.

ట్రాఫిక్ పోలీసు సేఫ్టీ జాకెట్స్ విడుదల

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రపంచ కేన్సర్ డే (ఫిబ్రవరి 4) సందర్భంగా మణిపాల్ హాస్పిటల్, విజయవాడ ట్రాఫిక్ పోలీసు శాఖ కోసం ప్రత్యేకంగా రూపొందించిన సేఫ్టీ జాకెట్స్‌ను బుధవారం సాయంత్రం నగర పోలీసు కమిషనరేట్‌లో కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, అడిషనల్ డిసిపి - ట్రాఫిక్ జోన్ ఎవిఎల్ ప్రసన్న కుమార్, మణిపాల్ హాస్పిటల్ క్లస్టర్ డైరెక్టర్ డా.కంటిపూడి సుధాకర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకతతో ఐక్యత అనే నినాదంతో నిర్వహించనున్న కేన్సర్ డే పోస్టర్‌ను కమిషనర్ మణిపాల్ హాస్పిటల్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. వినూత్న రీతిలో కేన్సర్ డేని నిర్వహించనున్న హాస్పిటల్ సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

సహకార చట్టాల సవరణను కేంద్రం ఉపసంహరించుకోవాలి

విజయవాడ : రాష్ట్ర సహకార సంఘాల సవరణ చట్టాన్ని రద్దు చేయాలని బుధవారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన రాజకీయపక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పులను అతిక్రమిస్తూ సహకార బ్యాంకులు, సహకార సంస్థలలోని వాటాలు సభ్యులు కానీ పెట్టుబడిదారులకు అమ్మాలని ఈ చట్టాల్లోని సెక్షన్లు నిర్దేశిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమావేశానికి అధ్యక్షత వహించిన హైదరాబాదుకు చెందిన 'సహకార ధర్మపీఠం' వ్యవస్థాపకులు సంభారపు భూమయ్య మాట్లాడుతూ సహకార చట్టంలో పొందుపరిచిన సహకార సూత్రాలకు భిన్నంగా ఈ చట్టాల్లోని సెక్షన్లు ఉన్నాయన్నారు. ఈ చట్టం అమలైతే సహకార వ్యవస్థ ఉనికికే ప్రమాదమని, ఈ రంగం స్వయంప్రతిపత్తి కోల్పోతుందని పేర్కొన్నారు. సన్న, చిన్నకారు రైతులు, చేతివృత్తిదారులు, బలహీనులకు సాధికారత కల్పిస్తున్న సహకార విధానాన్ని రక్షించేందుకు సవరించిన చట్టాల్లోని సెక్షన్లను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేయాలని భూమయ్య కోరారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ సహకార చట్టం రాష్ట్ర పరిధిలోని అంశం అని, కేంద్ర ప్రభుత్వానికి జోక్యం చేసుకునే హక్కు లేదని అన్నారు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలను సంప్రదించకుండా వారి ఆమోదం లేకుండా కేంద్రం ఏకపక్షంగా చట్టాలను తీసుకువస్తున్నదని ఆయన విమర్శించారు. సహకార వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వాల అధికార పరిధిలోనే ఉన్నందున ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని, ఈ రంగాన్ని కాపాడుకోవాలని ఆయన

రౌండ్‌టేబుల్‌లో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పుష్పరాజ్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కె.వి.వి.ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం నాయకులు పి.రమణయ్య, సహకారభూమి జర్నల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ దాసరి కేశవులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్క్‌షాప్

విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ కానూరులోని సెక్టార్ అంగన్వాడీ సెంటర్‌లో, విజయవాడలోని దుర్గాపురంలో సెక్టార్ 7 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్ నిర్వహించారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ఉద్యమంలా ప్రతిఒక్కరూ సామజిక బాధ్యతగా ముందుకు రావాలని అన్నారు. సోషల్ మీడియా మంచితో పాటు చేదు కూడా మనం చూస్తున్నామని, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లకు బానిసలుగా మారిన యువత ఎక్కువ శాతం ఉన్నారన్నారు. ఈ రకమైన సమస్యలకు ఈ లాంటి సమస్యలతో ఉన్నవిద్యార్థులు, యువతకు విజయవాడ పెజ్జోనిపేటలో ఏర్పాటు చేసిన నీతోడు మానసిక వికాస కేంద్రాన్ని ఉచితంగా 9490492020కి సంప్రదించవచ్చున్నారు.

అనంతరం కానూరు సెక్టార్ అంగన్‌వాడీ సూపర్ వైజర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై అంగన్ వాడి టీచర్స్‌కి నవజీవన్ బాల భవన్ వారు అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ఎస్‌కె.నజ్మా హెబ్ తుల్లా, కానూరు అదనపు శిశు సంక్షేమ అభివృద్ధి ప్రాజెక్టు అధికారి డి.జొస్నా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దుర్గాపురం సెక్టార్ 7అంగన్ వాడి సూపర్ వైజర్ వి.విజయ, అంగన్ వాడి దుర్గాపురం సెక్టార్7 విభాగాల టీచర్స్, నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ జె.జ్యోతి చంద్రిక, అంగన్‌వాడీ కానూరు సెక్టార్ విభాగాల టీచర్స్ పాల్గొన్నారు.

కానూరులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అంగన్వాడీలు

విజయవాడలోని దుర్గాపురంలో అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.